# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**

సర్క్యులర్ నెం.6/2017 తేది. 04-10-2017

కామ్రేడ్!

## బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికులకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల శుభాకాంక్షలు

3వ పి.ఆర్.సి., దీనిపై బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుచున్న పరిణామాలను ఇది వరకు తెలియ చేశాము. ప్రస్తుతము అనగా తేది. 29-09-2017న మన సి.ఎం.డి. గారు యూనియన్/అసోసియేషన్ల జాతీయ కార్యదర్శులకు వివరించిన దానిలోని ముఖ్యాంశాలు

**(1) బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ కమిటీ 15% పిట్‌మెంట్‌తో 3వ పి.ఆర్.సి.ని ఇవ్వాలని నిర్ణయించిన దానిని నేరుగా టి.ఒ.టి.కి పంపించటము జరిగింది.**

(2) టి.ఒ.టి. సెక్రటరీ మరియు సి.యం.డి. గారు, దీనిపై తదుపరి చర్యకు కమ్యూనికేషన్ల మంత్రి గారిని ఈ వారంలో కలిసి, 3వ పి.ఆర్.సి. రావటానికి ప్రయతిస్తామని చెప్పారు.

**(3) ఈ మధ్యలో మేనేజ్‌మెంట్ కమిటీ సిఫార్సులను బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డులో త్వరలో అప్రూవల్ తీసుకుంటామని కూడా చెప్పినారు.**

**(4) బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు 3వ పి.ఆర్.సి.ని ఇవ్వటానికి టి.ఒ.టి. సెక్రటరీ / కమ్యూనికేషన్ల మంత్రి గారు కూడా సుముఖంగా యున్నారని కూడా చెప్పినారు.**

పై వివరణ ఇచ్చిన తరువాత సి.ఎం.డి. గారు బి.ఎస్.ఎన్.ఎల్. లో సర్వీసుల గూర్చి వివరించటము జరిగినది. మొబైల్ రంగంలో మార్కెట్ షేర్ 8.6 (మార్చి 2017) నుండి 8.84 (జూలై 2017)కు చేరిందని చెప్పారు. సెప్టెంబర్ 25,26 తేదీలలో డిల్లీలోని ప్రగతీ మైదాన్‌లో బి.ఎస్.ఎన్.ఎల్. స్టాల్ పెట్టారు. దానిలో బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న ప్లాన్స్‌పై వివరించినారు. దేశంలోని ప్రైవేట్ ఆపరేటర్ల సి.ఇ.ఓ.లు మరియు శ్రీ ముఖేశ్ అంబానీ గారు కూడా బి.ఎస్.ఎన్.ఎల్. స్టాల్‌లలోని వివరాలను తెలుసుకొని ఈ రోజులలో నున్న గట్టి పోటీలో బి.ఎస్.ఎన్.ఎల్. ఒక్కటే రిలియన్స్ జియోకు గట్టి పోటీ నిస్తుందని మన సి.యం.డి. గారితో చెప్పినట్టుగా సి.యం.డి గారే స్వయంగా జాతీయ నాయకులకు చెప్పుతూ ఈ ఘనత బి.ఎస్.ఎన్.ఎల్. లో పని చేస్తున్న ప్రతి ఒక్కరి కృషి ఫలితమని చెప్పినారు.

II) తేది.1-10-2017 నుండి ఐ.డి.ఎ.5.3% పెరిగింది. అంటే తేది.1-10-2017 నుండి ఐ.డి.ఎ. 124.3% (119 + 5.3%)

III) కేంద్ర నాయకులు పి.ఎల్.ఐ. పై చర్చించగా, గత సంవత్సరము రెవెన్యూ ఆధారంగా రూ. 3000/-లు ఇచ్చామని, ఇప్పుడు కూడా ఇవ్వాలని ఉన్నది అంటూనే సి.ఎం.డి. గారు తేది. 29-09-2017న బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితిపై కూడా వివరించారు. జి.ఎస్.టి. ఇంప్లిమెంటేషన్ వల్ల జూలై నెల జీతాలు ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా ఇచ్చామని ఆగస్ట్/సెప్టెంబర్‌లో కొంత మెరుగైనదని వివరించారు. కావున పి.ఎల్.ఐ. పై నిర్ణయం మేది జరగలేదు. పి.ఎల్.ఐ. కి సంబందించిన కమిటీ మీటింగులు ఇంత వరకు మొదలు కాలేదు. వాస్తవాలు చెప్పకుండా కొందరు గొప్పలు చెప్పుకొనుట విచారకరము. మరియు సి.ఎం.డి.గారు చెప్పిన దానిలో ప్రతి సంవత్సరము జీత భత్యాలకు రూ.

16000 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ప్రస్తుతము బి.ఎస్.ఎన్.ఎల్. ల్యాండ్ లైన్ / బ్రాడ్ బ్యాండ్‌ల ద్వారా సంవత్సరానికి రూ. 12,000 కోట్లు సంపాదిస్తుందని చెప్పుతూ దీనిని ఇంకా మెరుగు పర్చాలని కోరారు. ఎన్.ఎఫ్.ఎస్. ద్వారా రూ. 1500 కోట్లు బి.ఎస్.ఎన్.ఎల్.కు వచ్చిందని కూడా చెప్పారు. ఢిల్లీలో మొబైల్ నెట్‌వర్క్ లో కాల్ కట్టింగులు జరుగుచున్నందు వల్ల బి.ఎస్.ఎన్.ఎల్.కు చెడ్డపేరు వస్తుందని చెప్పుతూ, దీనిని నివారించుటకు ఒడాఫోన్‌తో అనుసందానము అవుతున్నామని చెప్పారు.

IV) తేది. 03-09-2017న కేంద్ర క్యాబినేట్ సబ్ సీడరీ టవర్ కంపెనీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినది. దేశంలో 4,42,000 టవర్స్‌లలో బి.ఎస్.ఎన్.ఎల్.కు 66000 స్వంత టవర్స్‌లున్నాయని ఇది బి.ఎస్.ఎన్.ఎల్. కు మంచి అసెట్. కానీ బి.ఎస్.ఎన్.ఎల్. నుండి మొదట బి.బి.ఎన్.ఎల్.ను చేసి, ఇప్పుడు టవర్ కంపెనీని తేవడము అంటే బి.ఎస్.ఎన్.ఎల్.ను ముక్కలు ముక్కలుగా చేసి బలహీన పర్చాలనే ప్రభుత్వపు ఎత్తుగడకు వ్యతిరేఖంగా 15-09-2017 బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న యూనియన్‌లన్నియు వ్యతిరేకిస్తు దేశం మొత్తంలో లంచ్ అవర్ డెమానిస్ట్రేషన్ చేయటం జరిగింది. దీని వల్ల టవర్ కంపెనీ ప్రతి పాదన ఆగదు. కావున బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న అన్ని యునియన్లు ఏకత్రాటిపైకి వచ్చి పోరాడాల్సిన అవసరమెంతైనా యున్నది. లేనిచో 2 లక్షల 10 వేల మంది ఉద్యోగుల భవిష్యత్తు కష్టతరము కానున్నదని గ్రహించాలి.

దీని విషయంలో మన సి.ఎం.డి.గారు 29-09-2017 న మన నాయకులతో చర్చించారు. టవర్ కంపెనీ రావటం వలన 8% టాక్స్ వస్తుందని. డిప్రిసియేషన్‌లో 1500 కోట్లు తగ్గుతుందని చెప్పారు. దీనికి మన నాయకులు స్పందిస్తూ స్ట్రేటజిక్ పార్టనర్ వస్తే బి.ఎస్.ఎన్.ఎల్.ను ప్రైవేటైజ్ చేయటానికి మార్గము సుగమము అవుతుందని, టవర్స్‌ను హైవ్ చేసుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్. టాక్స్ పే చేయాల్సి వస్తుందని చెప్పుతూ ఈ విధానమును ఆపటానికి బి.ఎస్.ఎన్.ఎల్.లోని యూనియన్లు/ అసోసియేషన్లు నిరవదిక సమ్మెలో వెళ్ళడానికి ఆలోచిస్తాయని చెప్పారు. మనము ప్రభుత్వపు ఎత్తుగడలను అర్థం చేసుకొని విబేదాలు లేకుండా కార్మికుల భవిష్యత్తును కాపాడటానికి ఎల్లవేళలా సిద్దంగా యుండాలని కోరుతున్నాము.

(V) బి.ఎస్.ఎన్.ఎల్.లో 251 క్యాడర్లు ఉన్నవి 132 క్యాడర్ల డిజిగ్నేషన్ మార్పు చేయుటము జరిగినది. మిగతా 119 క్యాడర్ల విషయంలో కూడా తేది. 26-09-2017న జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయము కుదిరింది. ఈ క్రింది విధంగా మేనేజ్ మెంట్ కమిటీ అప్రూవల్ తర్వాత డిజిగ్నేషన్లు మారుస్తారు.

ఎ) ఎన్.ఇ1 టు ఎన్.ఇ.3 స్కేలు వారికి ఎ.టి.టి. గా ఇచ్చారు.

బి) ఎన్.ఇ4 & ఎన్.ఇ.5 స్కేలులో ఉన్న లైన్‌మెన్, కార్పెంటర్, మాసాన్, ప్లంబర్, పేయింటర్, ఎ.సి. మెకానిక్, సెవర్ మ్యాన్, వెల్డర్, టెక్నీషియన్ (టి.ఎఫ్), వైర్‌మెన్, పంపుఆపరేటర్, లిఫ్ట్ ఆపరేటర్స్,ఎ.సి. ఆపరేటర్(ఇ & ఎం) టెలిగ్రాఫ్ మెన్, జమేధార్, టెక్రిగాఫ్ ఓవర్ సీల్‌ల పేరు "జాయింట్ టి.టి."గా మారుస్తారు.

సి) ఎన్.ఇ.6 & ఎన్.ఇ.7 స్కేలులో ఉన్న టి.ఒ.ఎ.లను "జూనియర్ ఆఫీస్ అసోసియేట్"గా మారుస్తారు.

డి) ఛార్జి మేన్ ఆఫ్ టి.ఎఫ్, డ్రాఫ్ట్ మెన్ ఆఫ్ సివిల్ వింగ్, డ్రాఫ్ట్‌మెన్ (టి.ఎఫ్) లను జె.ఇ. (టి.ఎఫ్) మరియు జె.ఇ. (సివిల్)గా మారుస్తారు.

(VI) తేది. 07-09-2017 న మూడు జిల్లాలలోని బదిలీల విషయం గూర్చి తేది. 21-09-2017 మరియు 22-09-2017 లలో సర్కిల్ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమము చేపట్టడము జరిగింది. దీనిలో సర్కిల్ ఆఫీసు, హైదరాబాద్

జిల్లా, వరంగల్ నల్లగొండ, కరీంనగర్ మరియు ఖమ్మం జిల్లాల నుండి జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. రెండవ రోజు మేనేజ్‌మెంట్ చర్చలకు పిలిచి సంబంధిత జిల్లాలైన సంగారెడ్డి, వరంగల్, నిజామాబాద్, జి.ఎం.లకు ఉత్తరాలు వ్రాసి పరిష్కరింప చేస్తామని చెప్పారు. కావున ఆందోళన కార్యక్రమాన్ని వాయిదా వేయటం జరిగినది. ఇప్పటి వరకు తెలిసిన సమాచారము ప్రకారము జిల్లాలోని జి.ఎం.లు ప్రత్యేకించి వరంగల్, సంగారెడ్డిలలో స్పందన ఆశించినంతగా లేదు. వరంగల్‌లో పి.జి.ఎం, గారు మన జిల్లా కార్యదర్శితో చర్చించినప్పుడు చాలా వ్యతిరేక ధోరణిలో యున్నారు. పరిస్థితులలో మార్పు లేనిచో ఆల్ ఇండియా సమావేశం తర్వాత డైరెక్టర్ (హెచ్.ఆర్) దృష్టికి తీసుకెళ్ళి అదే నేపధ్యములో తిరిగి ఆందోళన కార్యక్రమము నిర్వహించుట జరుగును. తేదీల వివరాలు తెలియచేయగలను. రెండు రోజుల ధర్నా కార్యక్రమానికి సహకరించిన వారందరికి విప్లవాభినందనాలు.

**(VII)** 3వ పి.ఆర్.సి. గూర్చి తేది. 28-09-2017 న హైదరాబాద్‌లోని యూనియన్ల/అసోసియేషన్ల ప్రతినిధులు శ్రీ బండారు దత్తాత్రేయ ఎం.పి. గారికి 3వ పి.ఆర్.సి. గూర్చి మెమోరాండం సమర్పించినారు.

**(VIII)** బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికుల జీవన్మరణ సమస్యలు ప్రస్తుతం (2) ముఖ్యమైనవి (1) 3వ పి.ఆర్.సి. (2) సబ్సిడరీ టవర్ కంపెనీపై రెండు సమస్యలు సాధించుటకు బి.ఎస్.ఎన్.ఎల్.లోని అన్ని యూనియన్లను ఏకత్రాటిపై తేవటానికి ఢిల్లీలో ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, భవిష్యత్తు కార్యక్రమముపై సమిష్టి నిర్ణయము రాగలదని ఆశిద్దాము.

**(IX)** తేది. 01-10-2017 నాటికి బి.ఎస్.ఎన్.ఎల్. పి.ఎస్.యు. 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భములో బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికులందరికి శుభాభివందనములు, బి.ఎస్.ఎన్.ఎల్. అన్ని ఒడిదుడుకులను ఎదుర్కొని తన కాళ్ళపై నిలబడింది. దానికి క్యాజువల్ మజ్దూర్ నుండి సి.ఎం.డి. వరకు అందరు బి.ఎస్.ఎన్.ఎల్.ను రక్షించడానికి నడుం కట్టుకొని శ్రమిస్తున్నారు. కావున వారికి పేరు పేరున కృతజ్ఞతలు.

**(X)** తేది. 22-09-2017న మహబూబ్‌నగర్ జిల్లా వారు సర్కిల్ యూనియన్‌కు ఒక ఫ్యాన్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. అదే విధంగా ఖమ్మం జిల్లా కార్యదర్శి గారు రూ. 1000/-లు డోనేషన్ గా ఇచ్చారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

**ధన్యవాదములతో..**

భవదీయుడు

(signature)

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్
హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి .ఇ. – జిందాబాద్**

**కార్మికుల ఐక్యకత – వర్థిల్లాలి**

**బి.ఎస్.ఎన్.ఎల్. – లాంగ్ లీవ్**